నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

గురువారం 30 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 30, 2023 | WARANGAL HANUMAKONDA | 3

## కాంగ్రెసోళ్ల బాగోతం 60 ఏండ్లు చూసిన..



నల్లబెల్లి: కాంగ్రెసోళ్ల బాగోతాలు 60 ఏండ్లు చూసిన. కరెంటు లేక, నీళ్లు లేక పంటలు పండకపాయె. తెచ్చిన అప్పులు అట్లనే ఉండేది. సన్న బియ్యం కూడా దొర్కకపోయేది. గిప్పుడు కేసీఆర్ ముసలోళ్ల కట్టాలు తీరుత్తాండు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ ఇత్తామంటున్నరు. చిన్న మోటర్లు తీసేసి పెద్ద మోటర్లు పెట్టాలెనట. మూడు గంటల కరెంటు ఇత్తే మూడు గజాల జాగ తడుత్తదా? పెద్ద మోటర్లు పెడ్తే కరెంటు చాలుతదా? మోటర్లు కాలిపోతే ఎవడల్లిత్తడు? కాంగ్రెసోళ్ల తాత అల్లిత్తడా? గివీళ్లకు బుద్ధుందా? ఇదివరకే వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు అరిగోస పడ్డం. వాళ్లకు బుద్ధి లేక పోతే మాకు లేదా బుద్ధి. గిలాంటోళ్లను కొసాకిలి కూడా తొక్కనియ్యొద్దు. ఇప్పుడు కేసీఆర్ అన్నం పెడ్తాండు. ఎవుసానికి సరిపోను నీళ్లిత్తాండు. పంట సాయం చేత్తాండు. ముసలోళ్లకు పింఛన్ ఇత్తాండు. మతి తప్పి మాట్లాడుతున్న మందిని ముంచే కాంగ్రెసోళ్లను మేమెందుకు నమ్ముతం. కేసీఆర్ సార్‌తో ఉంటం. కారు గుర్తుకు ఓటేత్తం.

*- మహ్మద్ మైబూబ్అలీ, నల్లబెల్లి గ్రామ రైతు*



# కాపాడినోళ్లనే కాపాడుకుంటం..

సెంటర్ స్ప్రెడ్‌లో..

## కాంగ్రెస్ అంటే దళారుల రాజ్యం

మంచిగైన ఎవుసం పాడైతది.. భూముల విలువ పడిపోతది

కరెంటు లేకుంటే అరిగోస పడుతం.. మా బతుకులను మళ్లీ ఆగం చేసుకోం

కేసీఆరే కంటికి రెప్ప.. కడుపున పెట్టుకొని కాసుకుంటున్న బీఆర్ఎస్ వెంటే ఉంటం

స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు





*'కాంగ్రెసోళ్లుగాని, బీజేపోళ్లుగాని ఏనాడన్న రైతులను పట్టించుకున్నరా? సాగునీళ్లు, పెట్టుబడి సాయం ఇయ్యాలన్న ఆలోచన చేసిన్రా..? ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, కరెంటన్న ఇచ్చిందా? నీళ్లు లేక భూములన్ని పడావుపడ్డయ్.. రైతులు కూలీలై పనుల్లేక వలసపోయిన్రు.. తెలంగాణ వచ్చినంకనే ఎవుసం బాగుపడ్డది.. భూములన్నీ పచ్చబడ్డయ్.. భూముల విలువ కూడా పెరిగింది. రైతుల మొఖం తెలివైంది. చేతిల నాలుగు పైసలు కనవడుతున్నయ్. ప్రతి ఊల్లె ఏదోఒక పనిదొరుకుతాంది.. ఇంత మంచిగైనంక మళ్ల కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అంతా ఆగమైతది.. మంచిగ కట్టుకున్న ఇంటిని ఇచ్చగొట్టినట్లయితది. రైతులను.. అన్నివర్గాల ప్రజలను కాపాడుకున్న కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను కాపాడుకుంటం' అంటున్నారు రైతులు.. వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్‌ను కాదనుకుంటే నోటికాడి బుక్కను నేలపాలు చేసుకున్నట్లేనని స్పష్టం చేస్తున్నారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 29*

# నేడే పోలింగ్

**7,56,608**
వరంగల్ జిల్లా ఓటర్లు

**5,08,347**
హనుమకొండ జిల్లా ఓటర్లు

- వీరిలో మహిళలు 6,42,239 మంది
- మొత్తం ఐదు నియోజకవర్గాల్లో 1,275 పోలింగ్ కేంద్రాలు
- సెంటర్లలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు
- బరిలో 102 మంది అభ్యర్థులు.. మూడు నియోజకవర్గాల్లో రెండో ఈవీఎం
- ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రత
- రెండు జిల్లాల ఎన్నికల అధికారులు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్



వరంగల్ ఎనుమాముల మార్కెట్ ఆవరణలో వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న అధికారులు, సిబ్బంది

*అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జరుగనుండగా, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రమే ఆయా పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించారు. ఈ దఫా అభ్యర్థుల జయాపజయాలకు మహిళల ఓట్లే కీలకం కానున్నాయి. వరంగల్ జిల్లాలో 7,56,608 మంది, హనుమకొండ జిల్లాలో 5,08,347 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 6,42,239 మంది మహిళలే ఉన్నారు. మొత్తం ఐదు నియోజకవర్గాల్లో 1,275 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. అన్ని సెంటర్లలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్ల కోసం వసతులు.. సేవలందించేందుకు విద్యార్థులను నియమించారు. ప్రత్యేకంగా 48 మహిళ, మోడల్, యువత, దివ్యాంగుల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. బరిలో 102 మంది అభ్యర్థులు నిలువగా, మూడు నియోజకవర్గాల్లో రెండో ఈవీఎంను వినియోగిస్తున్నారు. 6,161 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు. కాగా, ప్రశాంత పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట భద్రత కల్పించినట్లు రెండు జిల్లాల ఎన్నికల అధికారులు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ వెల్లడించారు.*

*- వరంగల్ (నమస్తేతెలంగాణ)/హనుమకొండ, నవంబర్ 29*